క్లుప్తంగా

సాక్షిగణపతికి విశేష పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో లోకకల్యాణార్థం బుధవారం సాక్షిగణపతికి అభిషేకం, ఆలయ ప్రాంగణంలోని జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు నిర్వహించారు. సాక్షిగణపతి స్వామికి పంచామృతాలు, ఫలోదకాలు, హరిద్రోదకం,గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధ జలంతో అభిషేకం చేసి విశేష పుష్పార్చన, నివేదన కార్యక్రమాలు చేపట్టారు. అలాగే జ్వాలా వీరభద్రస్వామికి పంచామృతాలు, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, మల్లికాగుండంలోని శుద్ధజలాలతో అభిషేకం అనంతరం విశేషార్చన, అన్నాభిషేకం జరిపించారు. ఆయా పూజా కార్యక్రమాల్లో దేవస్థాన ఈవో ఎస్.లవన్న పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి కృషి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ పుల్యాల దివ్య

పగిడ్యాల: క్రీడల అభివృద్ధి కృషి చేస్తామని మండల జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఇండోర్ స్టేడియంను మంజూరు చేయించారని వెల్లడించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ పల్లె అరుణమ్మ, గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, వైఎస్సార్సీపీ నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, భూపిరెడ్డి, భాస్కరరెడ్డి, మోక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేడీసీసీ డైరెక్టర్ పదవీ కాలం పొడిగింపు

వెలుగోడు: కర్నూలు జిల్లా కో–ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌గా నందిరెడ్డి వెంకటేశ్వరమ్మ పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు అందడంతో వెంకటేశ్వరమ్మ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇప్పటికే మూడేళ్ల పాటు కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్‌గా ఎమ్మెల్యే అవకాశం కల్పించారని, మరో ఆరు నెలల పాటు తన పదవీ కాలన్ని పొడిగించడంతో రైతులకు మరింత సేవ చేసే భాగ్యం దక్కిందన్నారు. వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

సర్వేను త్వరితగతిన పూర్తి చేయండి

పగిడ్యాల: ప్రధానమంత్రి ఆయుష్మాన్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ వెంకటరమణ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు సూచించారు. బుధవారం కొత్త ముచ్చుమర్రి, నెహ్రూనగర్ గ్రామ పంచాయతీల్లోని జగనన్న లే అవుట్ కాలనీలను సందర్శించారు. అలాగే ఎస్సీ, బీసీ కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. హౌసింగ్ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి మార్చి 24లోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ పుల్లయ్య, సర్పంచ్ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి వీరన్న యాదవ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను అధిగమించాలి

మిడుతూరు: జగనన్న లే అవుట్లలో ఇంటి నిర్మాణాలు వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఉగాది లోపు అధిగమించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హౌసింగ్ డీఈ ప్రభాకర్, ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి, తహసీల్దార్ సిరాజుద్దీన్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న లే అవుట్లలో ఇంటి నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఉగాది పర్వదినానికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఫక్రుద్దీన్, హసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు రమేష్, విశ్వనాథ్, ఏపీఎం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

వెలుగోడు: బేడ బుడగ జంగాల కులస్తులకు శ్మశాన వాటికకు, కమిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని ఆ సంఘం నాయకులు కోరారు. బుధవారం బేడ బుడగ జంగం సంఘం నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం అధ్యక్షుడు చిత్తారి మల్లికార్జున మాట్లాడుతూ..వెలుగోడు పట్టణంలో బేడ బుడగజంగం కులానికి చెందిన దాదాపు 100 కుటుంబాలు ఉన్నాయని చెప్పారు. తమన ఎస్సీలు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బుగ్గ రాముడు, రంగస్వామి, కాంతారావు, మల్లయ్య, వెంకటస్వామి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

మునగ సాగుకు ప్రోత్సాహం

బండిఆత్మకూరు: రైతులు మునగ పంట సాగు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తున్నట్లు ఏపీవో వసుధారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఒక జాబు కార్డుకు ఐదెకరాలలోపు పొలం ఉన్న రైతులకు ఒక ఎకరం వరకు ఉచితంగా మునగ పంటను సాగు చేసుకోవడానికి ప్రభుత్వం ఉచితంగా మొక్కలు సరఫరా చేస్తుందని తెలిపారు.

ప్రజల ఆశీర్వాదాలు వైఎస్సార్ కుటుంబానికే

- సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



సమావేశానికి హాజరైన సచివాలయ కన్వీనర్లు, నాయకులు

పాములపాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం నుంచి నేటి వరకు నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలు వారి కుటుంబాన్ని ఆశీర్వదిస్తూ వస్తున్నారని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నారాయణరెడ్డి డిగ్రీ కళాశాల ఆవరణలో నియోజకవర్గ గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం నాటి నుంచే రాష్ట్రంలో నవరత్నాలతో సంక్షేమ పథకాలు అమలులోకి వచ్చాయన్నారు. అందులో భాగంగా గ్రామ, వార్డు వలంటీర్ల వ్యవస్థతో సంక్షేమ పథకాలను ప్రజల చేరువ చేశారన్నారు. ప్రభుత్వానికి పునాదులుగా వలంటీర్, సచివాలయ వ్యవస్థలు నిలిచాయని చెప్పారు.

టీడీపీ నాయకులకు అభివృద్ధి కనిపించడంలేదా?

రాష్ట్రంలో అభివృద్ధి లేదనే టీడీపీ నాయకుల కళ్లకు సంక్షేమ పథకాలు, గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు కనిపించటం లేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వలంటీర్ వ్యవస్థకు రక్షణ గోడలా సచివాలయ కన్వీనర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరు సమన్వయంతో పని చేసి ప్రజలకు మరింత సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జ్యోతి రామలింగేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చౌడయ్య, జబ్బార్, జూపాడుబంగ్లా జంగాల పెద్దన్న, సర్పంచులు బాలమద్దిలేటి, సావిత్రమ్మ, మాణిక్యమ్మ, వరప్రసాద్, మౌలాలి, కొత్తపల్లి శ్రీనాథరెడ్డి, దుద్యాల రఫి, సాయిరాం, మిడుతూరు వెంకటేశ్వర్లు, సాదిక్‌బాషా, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, ఎంపీటీసీలు బషీర్ అహ్మద్, కో ఆప్టెడ్ ముర్తుజావలి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ఉనికి కోసమే తప్పుడు ప్రచారాలు



మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

జూపాడుబంగ్లా: రాజకీయ ఉనికోసం టీడీపీ నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. బుధవారం నందికొట్కూరు మండలంలోని మల్యాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం మూడేళ్ల కాలంలో వారికి మంజూరు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇంకా రెండేళ్ల పాటు సంక్షేమ పథకాలను అందజేస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఫారసులు అవసరం లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ఇళ్లవద్దకే అందజేస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. టీడీపీ పాలనలో పచ్చచొక్కాలు వేసుకొన్న వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేవన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ నామరూపాల్లేకుండా పోతుందనే భయంతో ఆపార్టీ నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిని సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ ఘుకూర్, వైఎస్సార్‌సీపీ నాయకులు శంకరయ్య, అంజిబాబు, కృష్ణ, చిన్నమౌలాలి స్వామి, సహకార సొసైటీ చైర్మన్లు నగిసేల హుసేనయ్య, హరిసర్వోత్తమరెడ్డి, శాతనకోట వెంకటేశ్వర్లు, కోళ్లబావాపురం వెంకటేశ్వర్లు, మహేష్, బొల్లెలి రఘు, పైపాలెం ఇనయతుల్లా, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల పక్షపాతి ఎమ్మెల్యే శిల్పా

వెలుగోడు: శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ముస్లిం మైనారిటీల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని జామియా మసీద్, రోఖియాబీ దర్గా, షాదీఖానాలకు ఇటీవల ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారు. మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహబూబ్ బాషా, ఏపీ ఈడబ్ల్యూ ఐడీసీ నంద్యాల డివిజన్ ఈఈ లక్ష్మీనారాయణ వెలుగోడులో పర్యటించి ఆయా ప్రాంతాలను సందర్శించారు. త్వరలో పనులు ప్రారంభించేందుకు పిలుస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌ఖాన్, అమీర్ అలీఖాన్, జిల్లా కో–ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, కేఎండీ షరీఫ్, జబివుల్లా, ఖాదర్‌వలి, హారిఫ్, ఎంపీటీసీలు చాంద్‌బాషా, నసీరుద్దీన్, ముస్లిం మైనారిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శిల్పాకు ధన్యవాదాలు తెలిపారు. అధికారులు దర్గా, మసీదు, షాదీఖానాలను సందర్శించి పనులు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయడం శుభపరిణామమన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే బోట్లు సీజ్

కొత్తపల్లి: తెలంగాణ రాష్ట్రంలోని సింగోటం జాతర సందర్భంగా మరబోటు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు బోట్లు సీజ్ చేస్తామని తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ బుధవారం ప్రకటనలో హెచ్చరించారు. ఈనెల 14 నుంచి 18 వరకు సింగోటం జాతర ఉందన్నారు. కృష్ణానదిలో మరబోట్ల నిషేధం ఉందన్నారు. జాతరకు వెళ్లాలనుకునే వారి కోసం ఆర్టీసీ డిపో వారు బస్సుసౌకర్యం కల్పిస్తున్నారన్నారు. బోటు నిర్వాహకులపై నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్‌లో ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో ఎమ్మెల్యే, అధికారులు

పాములపాడు: ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జి ఒలింపియాడ్‌లో స్థానిక ఏపీ మోడల్ స్కూలు విద్యార్థులు ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించారు. బుధవారం పాఠశాలలో విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బంగారు పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పాములపాడుకు పేరు ప్రతిష్టలు తెచ్చారని కొనియాడారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ సాధన చేయించిన ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గోల్ మెడల్ సాధించిన 6వ తరగతి విద్యార్థులు మహీధర్, ప్రవీణ్, అమానుల్లా, 7వ తరగతి విద్యార్థులు జయ భాస్కర్, పల్లవి, రాముగౌడు, 8వ తరగతి లక్ష్మి కీర్తన, యశస్విని, చర్విత యాదవ్‌లకు గోల్డు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సీఐ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీఓ సుమిత్రమ్మ, సై అశోక్, పీఏసీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు చౌడయ్య, కో ఆప్టెడ్ ముర్తుజావలి, డైరెక్టర్ రామసుబ్బయ్య పాల్గొన్నారు.

విత్తన ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి

జూపాడుబంగ్లా: రైతులు విత్తనాలను ఎంపికచేసుకునే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించటంతో పాటు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త ధనలక్ష్మి, రమణయ్య, సుధాకర్, రవిగౌడు సూచించారు. బుధవారం నందికొట్కూరు మండలంలోని శాతనకోట, దామగట్ల గ్రామాల్లో సాగుచేసిన శనగ, మినుము పంట పొలాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని రైతులు బెట్టను తట్టుకొని అధిక దిగుబడులు ఇచ్చే ఎన్‌బీఈజీ–3 రకం శనగ, జీబీజీ–1మినుము పంటలను రైతులకు చూపించి అవగాహన కల్పించారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

మిడుతూరు: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని విశ్రాంత ప్రొఫెసర్ ఖలీల్ సయ్యద్ ముస్తఫా అన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవనూరు, మాసపేట గ్రామాల్లో కంది, శనగ పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని సూచించారు. అలాగే పాలేకర్ పద్ధతిలో సాగు చేస్తున్న సిరి ధాన్యాలు, వరి, కంది, పత్తి, శనగ పంట క్షేత్రాలను సందర్శించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిసెంట్ హుసేన్ బాషా, రైతులు హిదాయతుల్లా, ఫిరోజ్ బాషా పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న సేవలు చిరస్మరణీయం



వడ్డె ఓబన్న విగ్రహం వద్ద బైరెడ్డి రాజశేఖరరెడ్డి

జూపాడుబంగ్లా: స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డె ఓబన్న సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని తరిగోపుల గ్రామంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు గూడూరు రవికుమార్, రమణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు: అఖిల భారత వడ్డె ఓబన్న సేవా సమితి ఆధ్వర్యంలో మండల పరిధిలోని పీరుసాహెబ్ పేట గ్రామంలో వడ్డె ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. సమితి ఉపాధ్యక్షులు సంపంగి శివకృష్ణ, నాయకులు మల్లికార్జున, రామాంజనేయులు, వెంకటరమణ, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు పద్మలత బదిలీపై నందికొట్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్తున్న సందర్భంగా బుధవారం ఆమెను సన్మానించారు. హెచ్‌ఎం సత్యనాయక్ ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిత్రలేఖ, మాధురి, చెన్నమ్మ, రహిమాన్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ విడుదల చేయాలి

శ్రీశైలంప్రాజెక్ట్: సివిల్‌సప్లై హమాలీల కూలీరేట్లు పెంచుతూ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జీఓగా విడుదల చేయాలని సీఐటీయూ జిల్లాకమిటీ సభ్యుడు ఎం.చిన్నమారెన్న డిమాండ్ చేశారు. బుధవారం హమాలీలు సున్నిపెంటలోని సివిల్‌సప్లై గోడౌన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. మల్లికార్జున, మణి, జి.మల్లికార్జున,చిన్నప్రతాప్, భీమలింగడు, మురళి పాల్గొన్నారు.

హెలిప్యాడ్ పరిశీలన

శ్రీశైలంప్రాజెక్ట్: ఈనెల 13 నుంచి శ్రీశైలంలో జరగనున్న విశ్వహిందూ మహాసమ్మేళనానికి కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై హాజరు కానున్నారు. బుధవారం తహసీల్దార్ రాజేంద్రసింగ్ సున్నిపెంటలోని హెలిప్యాడ్‌ను పరిశీలించారు.

రథం మరమ్మతులకు శాప్ చైర్మన్ విరాళం



ఉత్సవ కమిటీ సభ్యులకు నగదు అప్పగిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు

పగిడ్యాల: మండలంలోని పడమర ప్రాతకోట కాశీ విశ్వేశ్వర, నందీశ్వర స్వామి తిరుణాలను పురస్కరించుకుని రథం మరమ్మతుల కోసం రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి రూ.లక్ష విరాళం అందజేసినట్లు నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు తెలిపారు. బుధవారం ఆయన ఆలయ ఆవరణలో ఉత్సవ కమిటీ సభ్యులైన బీరవోలు వెంకటేశ్వర్లు, రఘువీరశేఖర్ రెడ్డి, అంబటి శివశంకర్‌రెడ్డి, గజ్జల మహేశ్వరరెడ్డి, పిట్టల నాగేషులు, పుట్ట వెంకటరమణలకు నగదును అప్పగించారు.

13 నుంచి క్రీడా పోటీలు ప్రారంభం

తిరుణాల సందర్భంగా ఈనెల 13వ తేదీ నుంచి వివిధ క్రీడాపోటీలు ప్రారంభమవుతాయని రమేష్ నాయుడు తెలిపారు. 13న నియోజకవర్గ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్, ముగ్గుల పోటీలు, 14న రెండు పళ్ల పొట్టేలు పందెం పోటీలు, 15న నాలుగు పళ్ల వృషభాల బండలాగుడు పోటీలు, 16న అంతర్‌రాష్ట్రస్థాయి న్యూ కెటగిరీ విభాగం వృషభాల బండలాగుడు పోటీలు, పొట్టేలు పందెం పోటీలతో పాటు పౌరాణిక నాటకాల ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

సంక్రాంతి క్రీడా సంబరాలు ప్రారంభం



సంక్రాంతి క్రీడా సంబరాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీలు యుగంధర్ రెడ్డి, కలిమున్నిసా, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి

జూపాడుబంగ్లా: చదువుతో పాటు క్రీడల్లో రాణించిన వ్యుడే సమాజంలో సులభంగా గుర్తింపు పొందవచ్చని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీలు యుగంధర్‌రెడ్డి, కలిమున్నిసా, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నందికొట్కూరు పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడామైదానంలో సంక్రాంతి క్రీడా సంబరాలను వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్, కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో విభాగంలో రూ.1.50లక్షల నగదుతో నాలుగు బహుమతులు ఇస్తున్నట్లు వెల్లడించారు. క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు 75జట్లు వచ్చినందున జూపాడుబంగ్లా, మిడుతూరు, పగిడ్యాల, నందికొట్కూరు ప్రాంతాల్లో వేర్వేరుగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫైనల్ పోటీలను నందికొట్కూరులో నిర్వహించి విజేతలకు శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చేతులమీదుగా నగదు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మిడుతూరు సహకార సొసైటీ చైర్మన్ నాగతులసిరెడ్డి, తువ్వా రామకృష్ణారెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్‌గఫూర్, కౌన్సిలర్లు కాటిపోగు చిన్నరాజు, నాయబ్, అబ్దుల్‌రావూఫ్, సర్పంచ్ జనార్దన్‌గౌడు, ఎంపీటీసీలు నాగేశ్వరావు, సురేష్‌బాబు, జిల్లా శాప్ కోఆర్డినేటర్ రవికుమార్, పెరుమాళ్ల శ్రీనాథ్, పబ్బతి రవికుమార్, నాయకులు ఉస్మాన్‌బేగ్, ఆర్టీసీ బాబు, జబ్బార్, మార్కెట్‌రాజు, నంది కాలేజి ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, వీఆర్ శ్రీను, శాలిబాషా, పి.రమేష్, కిరణ్‌కుమార్‌రెడ్డి, రజినీ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జూపాడుబంగ్లాలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీలు, నాయకులు

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

జూపాడుబంగ్లా: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని జెడ్పీటీసీలు పోచా జగదీశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ అన్నారు. బుధవారం జూపాడుబంగ్లా ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సంక్రాంతి క్రీడా సంబరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ తోకల కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోసిక తరుణ్‌కుమార్‌రెడ్డి, కోసిక తిరుమలేశ్వరరెడ్డి, సూదిరెడ్డి రమేష్‌రెడ్డి, సర్పంచులు నాగార్జునరెడ్డి, పీఎం నాగిరెడ్డి, నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ చెన్నారెడ్డి, జంగాల సుంకన్న, సుధాకర్‌రెడ్డి, వినయ్, వెంకటరమణగౌడు, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు వరం 'జగనన్న తోడు'

జూపాడుబంగ్లా: చిరువ్యాపారులకు జగనన్న తోడు పథకం ఓ వరం లాంటిదని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన చిరువ్యాపారులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో సీఎం కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక వడ్డీలకు అప్పులుతెచ్చుకొని వడ్డీల భారం మోయలేక, సకాలంలో వాటిని తిరిగి చెల్లించలేక చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. జగనన్న తోడు పథకం వచ్చాకా చిరువ్యాపారులకు వడ్డీలేని బ్యాంకు రుణాలు ఇస్తూ వారు స్వయం ఉపాధిలో రాణించేలా సీఎం ప్రోత్సహించటం హర్షించదగిన విషయమన్నారు.

రికార్డులు సక్రమంగా లేకపోతే దుకాణాలు సీజ్

జూపాడుబంగ్లా: రికార్డులు సక్రమంగా లేకుంటే ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, విత్తనాల దుకాణాలను సీజ్ చేస్తామని ఆత్మకూరు ఏడీఏ ఆంజనేయులు హెచ్చరించారు. బుధవారం ఏఓ కృష్ణారెడ్డితో కలిసి మండ్లెం, జూపాడుబంగ్లా గ్రామాల్లో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. మండ్లెం గ్రామంలోని యుగంధర్‌రెడ్డి ట్రేడర్స్‌ను తనిఖీ చేయగా పెస్టిసైడ్స్‌కు సంబంధించి పీసీ సర్టిఫికెట్‌లో తేదీలేకపోవడాన్ని గమనించి సదరు కంపెనీ పురుగు మందుల విక్రయాలు నిలిపివేశారు.

17 నుంచి సీఐటీయూ మహాసభలు

ఆత్మకూరు: బెంగుళూరు నగరంలో ఈనెల 17న నిర్వహించే సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యేసురత్నం, కార్యదర్శి రాంనాయక్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయం వద్ద బుధవారం సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, కరీముల్లా, బాషా పాల్గొన్నారు.

నిబంధనల మేరకే కొనుగోళ్లు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానానికి సరుకుల సరఫరాకు టెండర్ ప్రక్రియ పూర్తి నియమ నిబంధనలకు లోబడే చేపట్టినట్లు దేవస్థాన అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతేడాది టెండర్ల ప్రకటనను ప్రముఖ దినపత్రికలో ప్రచురించామని, రివర్స్ టెండరింగ్ విధానాన్ని కూడా అనుసరించామి పేర్కొన్నారు.

ప్రతి చెంచు కుటుంబానికి ఇల్లు



చెంచులతో మాట్లాడుతున్న ఐటీడీఏ ప్రత్యేకాధికారి కేజీ నాయక్

జూపాడుబంగ్లా: ఇల్లులేని ప్రతి చెంచు కుటుంబానికి గృహం మంజూరు చేయించనున్నట్లు జిల్లా ఐటీడీఏ ప్రత్యేకాధికారి కేజీ నాయక్ తెలిపారు. బుధవారం ఆయన ఎంపీడీఓ మంజులవాణితో కలిసి మండలంలోని చెంచుల స్థితిగతులపై ఆరాతీశారు. అనంతరం ఆయన 80బన్నూరు గ్రామ సచివాలయంలో చెంచులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 14 మండలాల్లో 44 చెంచు గూడేలున్నాయన్నారు. అందులో 2,892 చెంచుకుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. వాటిల్లో ఇప్పటి దాకా 60శాతం మేర నివాస గృహాలుండగా మిగిలిన వారికి ఇంటి నిర్మాణం కోసం వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారంగా 80బన్నూరులో 33చెంచు కుటుంబాలున్నాయన్నారు. పారుమంచాల మజారా గ్రామమైన కొత్తసిద్దేశ్వరంలో నివాసం ఉన్న చెంచుల కుటుంబాల వివరాలు తెలుసుకున్నారు.

కొత్తపల్లి: మండలంలోపి ఆయా గిరిజన గూడెలలో నూతన గృహాలు నిర్మించేందుకు అర్హులైన వారిని గుర్తించాలని, దీనికోసం గ్రామ స్థాయి అధికారులు చేయాల్సిన సర్వేప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈఓఆర్డీ శ్రీనివాసులు నాయుడు, ఎంఈఓ శ్రీరాములు, ఐటీడీఏ ఏపీఓ రాజనాయక్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులు, స్థానికుల సౌకర్యార్థం దేవస్థాన వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం మార్కాపురానికి చెందిన శ్రావణి అనుపత్రి వైద్యురాలు, ధర్మకర్తల మండలి సభ్యులు డాక్టర్ సి.కనకదుర్గ గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి, పలు సలహాలు, సూచనలను అందించారు. గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ వారికి అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ శ్రీశైలం నుంచి వైద్యపరీక్షల నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు భక్తులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యార్థం దేవస్థాన వైద్యశాలలోనే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిబిరంలో అపోలో వైద్యులు డాక్టర్ ప్రవీణ్, విశ్రాంత ల్యాబ్‌టెక్నీషియన్ రాఘవేంద్ర, దేవస్థానం అసుపత్రి సిబ్బంది సేవలందించారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



అమలాపురం పాఠశాలలో భోగి మంటలు వేస్తున్న అధికారులు, విద్యార్థులు

ఆత్మకూరు: మండలంలోని అమలాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తహసీల్దార్ ప్రకాష్‌బాబు హాజరయ్యారు. పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రుక్మిణి, ఉపాధ్యాయులు అబ్బాస్, మహేశ్వరి, విజయ్‌కుమార్, వీఆర్వో భాస్కర్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ప్రగతి హైస్కూల్‌లో కరస్పాండెంట్ శకుంతల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

జూపాడుబంగ్లా: నందికొట్కూరు మండలంలోని దామగట్ల హైస్కూల్‌లో హెచ్‌ఎం పెర్సి ఇమ్మానియేల్ విద్యార్థులకు సంక్రాంతి పర్వదినం ప్రాముఖ్యతను వివరించారు. ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

మిడుతూరు: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను సంరక్షించుకోవాలని ఎంఈఓ మౌలాలి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ఎంఈఓ మౌలాలి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివకిరణ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.